# హత్యాకాండకు పాల్పడిన గూండాలను మిగలనివ్వం

### రౌడీలను, అరాచక వాదులను భట్టివిక్రమార్క ప్రోత్సహిస్తున్నాడు

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

బోనకల్లు, అక్టోబర్ 28 : హత్యాకాండకు పాల్పడిన గూండాలను మిగలనివ్వమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని గోవిందాపురం-ఎల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దాడిలో తీవ్రగాయాలపాలై ఖమ్మంలో చికిత్స పొందుతూ శనివారం ఎర్రబోయిన నాగేశ్వర రావు(38) మృతిచెందాడు. ఆయన మృతదేహానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బండి రమేశ్‌తో పాటు, సీపీఎం నాయకులు నివాళులర్పించి వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సంతా పసభలో తమ్మినేని వీర భద్రం మాట్లాడుతూ.. సీపీఎం పార్టీని అనిచివేతకు అనేక కుట్రలు జరుగుతున్నాయన్నారు. ఎర్రజెండాను లేకుండా చేయాలని చూస్తున్న పార్టీలు చరిత్రలో ఆ పార్టీలు మిగల కుండా పోయాయన్నారు. హత్యాకాండకు పాల్పడిన గూండాలను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులను, కార్యకర్తలను కాపాడుకోవడమే మా కర్తవ్యమన్నారు. అనంతరం పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు మాట్లా డుతూ.. రౌడీలను, అరాచకవాదులను ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క గూండాగిరి చేస్తున్న వారిని వెనుకేసుకొని వస్తున్నారన్నారు. భక్తి ముసుగులో సీపీఎం పార్టీ నాయ కులపై, కార్యకర్తలపై కాంగ్రెస్‌కు చెందిన రౌడీలు దాడు లకు పాల్పడి ప్రాణాలను తీస్తున్నారన్నారు. పోలీసులకు గ్రామంలో జరుగుతున్నటువంటి కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాన్ని తెలియజేసినా పట్టించకోకపోవడం వల్లనే ఇలాంటి మారణకాండ జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు బాధ్యతగా వ్యవహరించ కపోతే ప్రజలే బాధ్యత తీసుకొని కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటి కైనా గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉంచేందుకు పోలీసు యంత్రాంగం తగు చర్యలు తీసుకొని నాగేశ్వర రావు హత్యకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకొని శిక్షిం చాలని కోరారు. అనంతరం ఎర్రబోయిన నాగేశ్వరరావు అంతిమయాత్రలో వారు పాల్గొన్నారు. పోలీసు బందో బస్తు మధ్య ఊరేగింపుగా వెళ్లి అంత్యక్రియలను జరిపారు. సీపీఎం నాయకులు మాదినేని వీరభద్రరావు, వల్లంకొండ సురేశ్, కల్యాణపు బుచ్చయ్య, ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, తదితరులు నివాళులర్పించారు.




మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం, నాగేశ్వరరావుకు నివాళి అర్పిస్తున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

**మధిర అసెంబ్లీ అభ్యర్థి కమల్‌రాజు నివాళి..**

కాంగ్రెస్ నాయకుల చేతిలో హత్యకు గురైన ఎర్రబో యిన నాగేశ్వరరావు మృతదేహానికి బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుమారుడిని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జు నరావు, నాయకులు పారా ప్రసాద్, వెంగళ కనకయ్య, గద్దల వెంకటేశ్వర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

**రాజకీయ కక్షలతో భయభ్రాంతులకు గురైన ప్రజలు**

బోనకల్లు, అక్టోబర్ 28: మండలంలోని గోవిందాపు రం-ఎల్ గ్రామంలో రాజకీయ కక్షలతో ప్రజలు ఒక్కసా రిగా ఉలిక్కిపడ్డారు. కాంగ్రెస్, సీపీఎం నాయకుల మధ్య జరిగిన దాడుల్లో ఆరుగురికి గాయాలు కాగా, ఒకరు మృతిచెందిన విషయం విధితమే. ఈ దాడుల్లో ఎర్రబో యిన నాగేశ్వరరావు ఖమ్మంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందాడు. దీంతో గ్రామంలో ఎటువంటి అలజడులు, దాడులు, ఘర్షణలు జరగకుండా ఖమ్మం అడిషనల్ డీసీపీ కేఎస్ ఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఆరుగురు ఏసీపీలు, 10 మంది సీఐలు, 10 మంది ఎస్సైలు, 60మంది సిబ్బందితో గ్రామంలో శాంతిభద్ర తలు నెలకొల్పేందుకు అడిషనల్ డీసీపీ చర్యలు చేప ట్టారు. మృతిచెందిన ఎర్రబోయిన నాగేశ్వరరావు పార్టీకి చెందిన వారు ప్రశాంతంగా పోలీసులకు సహకరించాలని సీపీఎం నాయకులకు సూచించారు. కాంగ్రెస్ నాయకుల ఇళ్ల వద్ద ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీ సుల సమక్షంలోనే అంత్యక్రియలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గ్రామంలో పోలీసు కవాతు చేయడంతో ప్రజలంతా ఇళ్లకే పరిమిత మయ్యారు. అవాంఛనీయ సంఘటనలు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ డీసీపీ ప్రసాద్ హెచ్చరించారు.

**16మందిపై 302 కేసులు నమోదు**

ఈ నెల 26న గోవిందాపురం-ఎల్ గ్రామంలో సీపీఎం, కాంగ్రెస్‌ల మధ్య జరిగిన దాడుల్లో సీపీఎంకు చెందిన ఎర్రబోయిన నాగేశ్వరరావు తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘట నకు పాల్పడిన 16 మందిపై శుక్రవారం 306 హత్యా యత్న కేసును పోలీసులు నమోదు చేశారు. శనివారం నాగేశ్వరరావు మృతిచెందడంతో ఆ కేసును 302గా కొన సాగిస్తున్నామని పోలీసు అధికారులు తెలిపారు.



అడిషనల్ డీసీపీ ఆధ్వర్యంలో గ్రామంలో పోలీసు బందోబస్తు

## లింగాల విజయాన్ని కోరుతూ ఇంటింటి ప్రచారం



చింతకాని: బస్వాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

చింతకాని, అక్టోబర్ 28: మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ నాయకులు, బూత్ కన్వీనర్లు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తు న్నారు. మండలం నుంచి కారు గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి లింగాల కమల్‌రాజుకు గతం కంటే భారీ మెజార్టీ అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. మ్యానిఫెస్టో లోని ప్రతి అంశాలను ఇంటింటికెళ్లి ఓటర్లకు వివరిస్తున్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల కార్యదర్శి బోడ్డు వెంకట్రామారావు, సోమా నాగేశ్వరరావు, పోల్నీడు కొండల్, బోడ్డు శ్రీను, కాళంగి లలిత, కాళంగి డేవిడ్, నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు, రైతుబంధు సమితి నాయకులు పాల్గొన్నారు.

**ఇనగాలి, రామన్నపాలెం గ్రామాల్లో..**



ఎర్రుపాలెం: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, అక్టోబర్ 28: మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమ ల్‌రాజు గెలుపు కోరుతూ మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శని వారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఇనగాలి, రామన్నపాలెం గ్రామాల్లో బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి అనంతరం ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కారు గుర్తుపై ఓటు వేసి కమలరాజును అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, నాయకులు మొగిలి అప్పారావు, కొత్తపల్లి విద్యాసాగర్, శెట్టిపల్లి మన్మోహన్‌రెడ్డి, నర సింహా, బాలరాఘవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొండేపాటి సాంబశివరావు, రామకోటయ్య, చిట్టిబాబు, పుల్లారెడ్డి, ప్రశాంత్, కిశోర్‌బాబు, భాస్కర్, గోపిరాజ్ పాల్గొన్నారు.

## తానా ఫౌండేషన్ సేవలు అనిర్వచనీయం



నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సామినేని ఫౌండేషన్ నిర్వాహకులు

మధిరరూరల్, అక్టోబర్28: తానా ఫౌండే షన్ సేవలు అనిర్వచనీయమని ఎంఈవో ఎం ప్రభాకర్ అన్నారు. మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం తానా ఫౌండేషన్ వారి సౌజన్యంతో నిర్మించిన నీటి శుద్ధి కేంద్రాన్ని సామినేని ఫౌండేషన్ అధ్య క్షుడు సామినేని రవి, నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ తానా ఫౌండేషన్ ద్వారా నిరు పేద ప్రతిభా విద్యార్థులకు సైకిల్స్, లాప్‌టా ప్‌లు, స్కూల్ బ్యాగులు, దివ్యాంగులకు ట్రైసై కిల్స్, ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్లు అంద జేస్తూ అందరి మన్ననలు పొందుతున్నార న్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీహరి, ఇబ్రహీం, ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివా సరావు, తానా ఫౌండేషన్ నిర్వాహకులు శశాంక్, అంకం ప్రవీన్, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల పట్ల అధికారులకు అవగాహన ఉండాలి

### ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి

మామిళ్లగూడెం, అక్టోబర్ 28: ఎన్నికల విధుల పట్ల అధి కారులు అవగాహన కలిగి ఉండాలని ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్, ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం ఎన్నికల సంఘం, ఢిల్లీ నుంచి తెలంగాణ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిట ర్నింగ్ అధికారులకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమిషనర్, అదనపు కలెక్టర్ మధుసూదన్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధు లు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చేపట్టాల్సి ఉం టుందన్నారు. సందేహాల నివృత్తి కోసం ఎన్నికల సం ఘం చేపట్టిన ఆన్‌లైన్ సెషన్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాతీయ స్థాయి మాస్టర్ శిక్షకులు సయ్యద్ నసీర్ జమీల్ నామినేషన్లు, నామినేషన్ల పరిశీలన, గుర్తుల



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రిటర్నింగ్ అధికారులు

కేటాయింపు, వివిధ అనుమతుల మంజూరు, పోలింగ్ రోజు ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, సువిధ, ఓట్ల లెక్కింపు విధానంపై అవగాహన కల్పించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఆర్డీవోలు జీ గణేశ్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసీ రాజేశ్వరి, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాంబాబు, ఈడీఎం దుర్గాప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

ఖమ్మం సిటీ, అక్టోబర్ 28: విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్-2023లో భాగంగా ఖమ్మం యూనియన్ బ్యాంక్ రీజనల్ ఆఫీసు ఆధ్వర్యంలో శనివారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ హనుమంతరెడ్డి మాట్లాడుతూ.. బ్యాంకు లావాదేవీల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండా లని సూచించారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి రంజి త్‌కుమార్, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

## వైన్‌షాపుల్లో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు



వైన్‌షాపులో తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ సీఐ రాజశేఖర్

సత్తుపల్లి, అక్టోబర్ 28: పట్టణంలోని వైన్‌షాపులను ఎక్సైజ్ సీఐ రాజశేఖర్‌రావు శనివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా క్రాంతి వైన్స్, శబరి వైన్స్‌లలో తనిఖీలు చేపట్టగా క్రాంతి వైన్స్‌లో రికార్డులు సరిగా లేవని కేసు నమోదు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వైన్‌షాపులో రికార్డులను సక్రమంగా నడపాలని, నియమ నిబం ధనలు పాటించాలని లేనట్లయితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్, సిబ్బంది ఉన్నారు.

## జమలాపురం ఆలయం మూసివేత

ఎర్రుపాలెం, అక్టోబర్ 28: చంద్రగ్రహ ణాన్ని పురస్కరించుకొని శనివారం మధ్యాహ్నం 3 గంటలకు జమలాపురం వేంక టేశ్వరస్వామి ఆలయంలోని దేవతామూర్తు లకు మహానివేదన చేసిన అనంతరం ద్వార బంధనం చేశారు. తిరిగి ఆదివారం ఉదయం ఆలయాన్ని శుభ్రం చేసి దేవతా మూర్తులను అభిషేకించి సంప్రోక్షణ అనంతరం ఉదయం 9 గంటలకు భక్తులకు దర్శనం చేయిస్తామని ఆలయ ఈవో జగన్మోహన్‌రావు తెలిపారు.



ఆలయ తలుపులను మూస్తున్న అర్చకులు